# ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

## మూడు రోజులు హెూరాహెూరీగా సాగిన పోరు



- పురుషుల విభాగంలో విన్నర్‌గా రంగారెడ్డి, రన్నర్‌గా మహబూబ్ నగర్
- మహిళల విభాగంలో విన్నర్‌గా నల్గొండ, రన్నర్‌గా రంగారెడ్డి
- ముఖ్య అతిధులుగా ఎంపి రఘురాంరెడ్డి, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి



**కొత్తగూడెం, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పిఎస్ఆర్ ట్రస్ట్, భద్రాద్రి కొత్తగూడెం కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ చీకటి కార్తీక్ నిర్వహణలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం రాత్రి ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరైన ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు. మహిళల విభాగంలో నల్గొండ జట్టు, పురుషుల విభాగంలో రంగారెడ్డి జట్టు విజేతలుగా నిలిచాయి.

**పురుషుల జట్టు విజేతగా రంగారెడ్డి**

నిర్ధిష్ట సమయంలో రంగారెడ్డి జట్టు 41 పరుగులు చేయగా మహబూబ్ నగర్ జట్టు 28 చేసింది. 13 పాయింట్స్ తేడాతో రంగారెడ్డి జట్టు విజయం సాధించింది.

**మహిళల జట్టు విజేత నల్లగొండ**

నిర్ధిష్ట సమయంలో నల్గొండ జట్టు 33 పాయింట్స్ చేయగా రంగారెడ్డి 27 పాయింట్స్ సాధించింది. రంగారెడ్డి జట్టుపై నల్లగొండ జట్టు 6 పాయింట్స్ తేడాతో విజయం సాధించింది

**పురుషుల విభాగంలో**

మొదటి స్థానం రంగారెడ్డి, రెండవ స్థానం మహబూబ్ నగర్, మూడవ స్థానం కరీంనగర్, నల్గొండ, ఐదవ స్థానం ఖమ్మం, ఆరవ స్థానం వరంగల్, ఏడవ స్థానం మెదక్, ఎనమిదవ స్థానం ఆదిలాబాద్, తొమ్మిదవ స్థానం నిజామాబాద్, పదవ స్థానం హైదరాబాద్‌లకు దక్కాయి.

**మహిళా విభాగంలో..**

మొదటి స్థానం నల్గొండ, రెండవ స్థానం రంగారెడ్డి, మూడవ స్థానం ఖమ్మం, నాల్గవ స్థానం హైదరాబాద్, ఐదవ స్థానం వరంగల్, ఆరవ స్థానం మెదక్‌లకు దక్కాయి. విజేత జట్లకు నగదు బహుమతి పంపిణీ చేసిన అనంతరం జిల్లాకు చెందిన పలువురు కబడ్డీ క్రీడాకారులు, క్రీడా పోటీల నిర్వహణలో క్రియాశీలకంగా ఉంటూ సహాయ సహకారాలు అందించిన కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులను శాలువాతో సన్మానించి మెంమోటోలతో సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు క్రీడాకారులకు చేయూత ఇవ్వడంతో పాటు, క్రీడలను ప్రోత్సహించడంలో పొంగులేటి కుటుంబం ముందుం టుందని, గతంలో వాలీబాల్ ప్రస్తుతం నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆదర్శించిన కొత్తగూడెం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి పోటీలకు హాజరైన క్రీడాకారుల మదిలో పొంగులేటి టీం అందించిన సేవలు వారి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, కోనేరు సత్యనారాయణ, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, వూకంటి గోపాల్ రావు, జెవిఎస్ చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఐఎన్టియూసి రజాక్, పీతాంబరం, చింతలపుడి రాజశేఖర్, నూకల రంగారావు, పెదబాబు, శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ, రాష్ట్ర నలుమూలాల నుండి వచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు ముఖ్య కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.





# రేవంత్ సర్కార్ మెడలు వంచిన కేటీఆర్

- విద్యుత్ చార్జీలు పెంపును తిప్పికొట్టిన బిఆర్ఎస్
- ప్రజలపై భారాలు మోపడం కాదు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- బిఆర్ఎస్ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ
- ప్రభుత్వ కుటిల ప్రయత్నాన్ని విఫలం చేసిన సందర్భంగా సంబురాలు
- జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుకు స్వీట్ తినిపించిన పూర్ణ

**కొత్తగూడెం, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 18500 కోట్ల రూపాయల భారాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున ఈఆర్‌సి ఎదుట ప్రజల గొంతుకను వినిపించి విద్యుత్ చార్జీల పెంపును నిలుపుదల చేసిందని, బిఆర్ఎస్ ప్రజల పక్షాన ఉంటుందని, ప్రజలపై భారాలు మోపడం కాదు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల ప్రయత్నాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం విఫలం చేసి విజయం సాధించిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేశారు. దీనిలో భాగంగా విద్యుత్ జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకి బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ పూర్ణ మిఠాయి తినిపించారు. అనంతరం పూర్ణ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నిత్యం కరెంటు కోతలతో సతమతమైన తెలంగాణ ప్రాంతాన్ని కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ తెచ్చుకున్న తర్వాత 2014 నుండి 2023 వరకు బిఆర్ఎస్ పార్టీ పరిపాలించిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసి, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తును అందజేసి ఏ రోజు కూడా విద్యుత్ చార్జీలను పెంచలేదని, పది నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయడం మరిచి తెలంగాణ రాష్ట్ర ప్రజలపై 18500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారం మోపాలని చూడటంతో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రజల తరపున కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి



మధుసూదనా చారి తదితరులు ఇఆర్‌సి ఎదుట హాజరై ప్రజల గొంతుక వినిపించి విద్యుత్ చార్జీలు పెంచవద్దని తమ వాదనను తెలపడంతో ఈఆర్‌సి విద్యుత్ చార్జీల పెంపుదలను నిలిపి వేసిందని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ఇటువంటి పన్నుల భారాన్ని మోపకుండా వారు అధికారంలోకి రావడానికి ఇచ్చినటువంటి 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని అన్నారు.